RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com   అక్షరనిజం నగరనిజం   తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 73 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 5 గురువారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## పకడ్బందీగా 'బడిబాట

- బడి ఈడు పిల్లలను బడిలో చేర్చడమే లక్ష్యం
- ఈనెల 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం: డీఈఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 4 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభానికి ముందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయ్యాయని అందుకని గుణంగా జిల్లాలో ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడం, మన బడిలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటివి చేయాలని డిఇఓ సూచించారు. నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ప్రోత్సహించేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాల స్థాయిలో బడిబాట కార్యక్రమంలో రోజుకో కార్యక్రమం నిర్వహిస్తారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచడం, గుణాత్మక విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ఆరో తేదీ నుండి చేపట్టనున్న బడిబాటకు ఏర్పాట్లు పూర్తి పూర్తి చేశామని తెలిపారు. ఇదివరకే జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి అధికారులతో సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేయడం పూర్తి అయిందని తెలిపారు. మండల స్థాయి, నేడు జూన్ 5న పాఠశాల స్థాయి సన్నద్ధ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జూన్ 6న బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పాఠశాల స్థా యిలో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. గ్రామస్తుల సహకారంతో బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని సమీప పాఠశాలలో చేర్పిస్తారు. 7న ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి, వారి జాబితా తయారు చేయాలి. 7 నుండి 10వ తేదీ వరకు పాఠశాల పరిధిలోని పిల్లలను గుర్తించి వారు బడిలో చేరేలా చేయడం, అంగన్‌వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయించాలి. గ్రామ విద్యా రిజిస్టర్‌లో ఈ సందర్భంగా మార్పులు చేయాలి. 5వ, 7వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత తరగతుల్లో నమోదు చేయించాలి. గత సంవత్సరంలో తక్కువ నమోదు ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో తల్లిదండ్రులను కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ఈ విద్యాసంవత్సరంలో నమోదు పెంచడానికి కృషి చేయాలి. బాల కార్మికులను గుర్తించి, వారిని చదువుకునేలా చేయాలి. పుస్తకాలు, ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉంచుకోవాలి. 11న తరగతి గదులను శుభ్రం చేయడం, మంచినీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. 12న పాఠశాలల పున:ప్రారంభం సందర్భంగా పండుగ వాతావరణంలో బడి తెరిచి తల్లిదండ్రులను పిలిచి వారితో సమావేశం కావాలి. మంచి ఫలితాలు సాధించిన పూర్వ విద్యార్థులతో ఇతర విద్యార్థులను ప్రోత్సహించాలి. తేదీన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులతో ప్రారంభించాలని, అదే రోజు విద్యార్థు లకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం లను అందించాలని, 13న విద్యార్థులందరినీ బడికి రప్పించడం, సామూహిక విద్యాభ్యాసం నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. 16న ఎఫ్ ఎల్ ఎన్ , ఎల్ ఈ పి దినోత్సవం నిర్వహించాలని, 17న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విలీన విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించాలని18న తరగతి గదుల డిజిటలీ కరణపై అవగాహన, మొక్కల పెంపకం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించాలి. జూన్ 19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించాలని సూచించారు. నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్ని సకల సౌకర్యాలతో విద్యార్థుల భవితకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేసవి సెలవుల తర్వాత ఈ నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని డీఈవో తెలిపారు. విద్యార్థికి ఉచిత విద్యతోపాటు వారిలోని నైపుణ్యాలను పెంచేందుకు అనేక రకాల కార్యక్రమాలు పాఠశాలలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం బడుల్ని తీర్చిదిద్దింది. విద్యార్థికి ఏకరూప దుస్తులు, 2 జతల యూనిఫాం, ఉచితంగా పాఠ్య, రాత పుస్తకాలను పాఠశాలలు తెరిచిన మొదటిరోజునే అందజేసేలా ఏర్పాట్లు చేశామని డిఈవో తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ టెక్నాలజీ, డిజిటల్ విద్య ,క్రీడాల తో పాటు అనేక రకాల కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు..

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- భూ సమస్యలకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలి
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పి.యాదయ్య
- తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సీపీఐ(ఎం) సమావేశం



ఇబ్రహీంపట్నం, జూన్ 4 (నగరనిజం) : ఆపరేషన్ కగార్ పేరుతో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం మావోయిస్టులు, ఆదివాసి గిరిజన ప్రజలపై సాగిస్తున్న హత్యాకాండను వెంటనే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతియుత చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు పగడాల యాదయ్య అన్నారు. బుధవారం రాగన్నగూడలోని సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ(ఎం) తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా సమస్యలతో సతమతమయ్యే ప్రజలు అసంతృప్తితో చేసే ఉద్యమాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని, అందులో భాగంగానే ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హతమారుస్తుందని అన్నారు. వెంటనే ఈ దుష్ట చర్యలను ఆపి ప్రజాస్వామ్య పద్ధతుల్లో మావోయిస్టులు ఆదివాసి గిరిజన ప్రజలతో శాంతియుత చర్చలు జరిపి వారు లేవనెత్తిన అంశాలను పరిష్కరించాలని అన్నారు. సమస్యలు ఉన్నంతకాలం ప్రభుత్వాలకు ఉద్యమకారులు ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో భూభారతి పేరుతో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యలను అన్నింటిని పరిష్కరించాలని అన్నారు. అనేక మంది ప్రజల అసైన్డ్ ప్రభుత్వ భూములను ఇప్పటికీ ధరణిలో ఎక్కించక పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాంటి వారిని గుర్తించి వెంటనే ఆన్లైన్లో ఎక్కించే వారికి పాస్ పుస్తకాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను యదేచ్ఛగా కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అలాంటి వాటిని గుర్తించి ప్రభుత్వ భూములను కాపాడాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పార్టీ, ఇతర ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుర్కయాంజాల్ మున్సిపల్ సీపీఐ(ఎం) కార్యదర్శి డి కిషన్, కమిటీ సభ్యులు సత్యనారాయణ, అరుణ్ కుమార్, రామ్ మూర్తి, కే.శారద, శంకరయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణల నుండి బచ్చకుంటను కాపాడండి

- అక్రమణలపై వినతిపత్రం అందించిన తాజా మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్



మహేశ్వరం జూన్ 04 (నగరనిజం) :అక్రమణలకు గురవుతున్న భూమిని కాపాడాలని బాచుపల్లి తాజా మాజీ సర్పంచ్ యాలల శ్రీనివాస్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని బాచుపల్లి గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ యాలల శ్రీనివాస్ రెవెన్యూ సదస్సుకు హాజరైన ఎమ్మార్వో గోపాల్ కు అక్రమణలకు గురవుతున్న బచ్చకుంట తో పాటు సర్వేనెంబర్ 22 లో ముస్లిమ్స్ కు సంబంధించిన కబ్రస్తాన్ కూడా అక్రమణలకు గురవుతుందని ఆయన ఆరోపించారు. అనంతరం ఎమ్మార్వో కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమణలకు గురవుతున్న భూమిని కాపాడాలని ఆయన ఎమ్మార్వో కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో థామస్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో వందరోజుల ప్రత్యక్ష ప్రణాళిక

- కమిషనర్ఎన్ .వసంత





జవహర్ నగర్ జూన్ 4 ( నగర నిజం.న్యూస్): వందరోజుల ప్రత్యక్ష ప్రణాళికలో భాగముగా ఈ రోజు మునిసిపల్ పరిధిలోని పలు డివిజన్ల యందు డ్రైనేజ్ శుభ్రం చేయుట. వీధి కుక్కలను పట్టుట జవహర్ నగర్ ప్రజలకు తడి చెత్త పొడి చెత్తను వేరు చేయుట మొదలగు పనులు చేయుటకు గాను కమీషనర్ ఎన్ వసంత మహిళా సంఘాల వారితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ డి ఇ మాధవ చారి , శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ సందీప్ మునిసిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## 5నుండి ఆగస్టు 15వ తారీకు వరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి



హైదరాబాద్ జూన్ 4 (నగరనిజం న్యూస్ )భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో 11 సంవత్సరాలు అభివృద్ధి సంక్షేమం తో పాటు దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ సమర్థవంత నాయకత్వాన్ని అందిస్తున్న శుభ తరుణంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టాలని జూన్ 9నుండి 18 వరకు భారతీయ జనతా పార్టీ నిర్ణయించినట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. జూన్ 5వ తారీఖు నుండి ఆగస్టు 15వ తారీకు వరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కార్యకర్తలందరూ ప్రజలతో మమేకముకు చెట్లు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అందరూ యోగా దినోత్సవం లో పాల్గొనాలని పిలుపునిచ్చారు..జూన్ 25న ఎమర్జెన్సీ డే సందర్భంగా తీసుకునే కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించడం కోసం అన్ని జిల్లా లో కార్యాశాలలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. అదేవిధంగా జూన్ 6న అన్ని మండల, డివిజన్ లలో పార్టీ కార్యవర్గ సమావేశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. స్థానిక సమస్యలు పరిష్కారం, పార్టీ కార్యక్రమాలు ఇతర సమస్యలు తదితర వాటిపై చర్చించి కార్యక్రమాలను రూపొందిస్తారని తిలిపారు. జూన్ 7న సోషల్ మీడియాకు సంబంధించిన రాష్ట్ర స్థాయి కార్యా శాల హైదరాబాదులో ఉంటుందని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,నాయకులు

- సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో పలువురు లబ్ధిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బుధవారం
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య,పలువురు నాయకులు,అధికారులు పూజాకార్యక్రమం నిర్వహించి,కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేయడం జరిగింది.



(నగరనిజం) రిపోర్ట్ శ్రీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్), ఏఎమ్ సి ఉపధ్యక్షుడు వినయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు,వీరభద్రేశ్వర ఆలయ ధర్మకర్త మండలి గువ్వ భీమన్న,రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదరినాథ్ పటేల్,ఎంపీడీఓ మసూద్ షరీఫ్,హౌసింగ్ ఏఈ సౌమ్య,పంచాయతీ కార్యదర్శి శివ శంకర్, పంచాయతీ కరోబర్ సత్యయ్య, పెద్దలు శంబుడి వీరన్న,సంగమేశ్వర్ పాటిల్,మంగ అశోక్ పటేల్,మోహన్,దుర్గేష్,చిల్లెళ్ల రాములు,ఇటికేపల్లి మాజీ ఎంపీటీసీ పండరీ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు దత్తు గౌడ్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ సంక్షోభంలో మానవుడు

- వాతావరణ మార్పుల కారణంగా ప్రతి సంవత్సరం భూమి నుండి అదృశ్యమవుతున్న సుమారు పదివేల జీవ జాతులు
- భారతపర్యావరణ వ్యూహాత్మకగమనాలు
- హరిత పర్యావరణవాదమే శ్రేయస్కరం
- నిపుణుడు సైన్స్ రచయిత - డాక్టర్ భారత రవీందర్



**రచయిత : డాక్టర్ భారత రవీందర్**
**9912536316**

అనాది నుండి మానవుడు పర్యావరణ స్పృహ కలిగియుండి ప్రకృతితో మమేకమై జీవిస్తు ఉండేవాడు . కానీ నేడు మనిషి శాస్త్ర సాంకేతిక పరిశోధనలు నూతన ఆవిష్కరణలతో ప్రకృతి గోళాన్ని మరిచి విజ్ఞానగోళంలో విహరిస్తున్నాడు . సకల జీవరాశుల ఉమ్మడి ప్రయోజనాలను మరచి అభివృద్ధి ఆధునికతల జీవనశైలి మాటున అత్యాశ అవసరాలు తీర్చుకోవడానికి సహజ వనరులను విధ్వంసం చేస్తూ పర్యావరణ సంక్షోభంలో కూరుకుపోతున్నాడు . భూఉష్ణోగ్రతల పెరుగుదలకు కళ్ళెం వేయాలన్న పారిస్ ఒప్పందం అమలు ఎండమావిగానే మిగిలిపోతున్నది . ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించేందుకు 1972లో స్టాక్‌హోమ్ ( స్వీడన్ ) లో యూఎన్ఓ అధ్వర్యంలో జరిగిన మానవుడు- పర్యావరణం అంతర్జాతీయ సదస్సు లో ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం ( వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే ) ను జరుపుకోవాలని సభ్యదేశాలు నిర్ణయించాయి . మొట్టమొదట 1973 జూన్ 5 "ఒకే ఒక భూమి" అనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినమును ప్రపంచదేశాలన్నీ జరుపుకున్నాయి. ఈ సంవత్సరం 2025 జూన్ 5న "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి " ( బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ ) అనే ఇతివృత్తంతో జరుపుకుంటున్నాము . ఈ ఏడాది 52వ ప్రపంచ పర్యావరణ వేడుకలకు రిపబ్లిక్ ఆఫ్ కొరియా దేశం అతిధ్యమివ్వనున్నది . మన దేశంలోఒక రోజు ముందుగానే వన్ నేషన్- వన్ మిషన్ - ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ అనే నినాదంతో భారత పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది . ఈ ప్రచారం భారత దేశం యొక్క ప్రధానపర్యావరణ చొరవగా పరిగణించబడుతుంది . పర్యావరణ సానుకూల జీవనశైలి ( మిషన్ లైఫ్ ) తో అనుసంధానించబడిన పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరత్వం పట్ల భారతదేశం యొక్క అచంచలమైన నిబద్ధతను ఈ నినాదం ప్రతిబింభిస్తుంది . వాతావరణచర్య మహాసముద్రాలరక్షణ పర్యావరణ వ్యవస్థల మరమ్మతులు జీవవైవిధ్యాన్ని నిలుపుకోవడం స్థిరమైన ఉత్పత్తి వినియోగం వంటి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో పర్యావరణ సంక్షోభాన్ని నివారించడంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించడం ఒక ముఖ్యమైన సహకారంగా పనిచేస్తుంది . నేటి పర్యావరణ సంక్షోభానికి స్థూలంగా వాతావరణ మార్పు , మహమ్మారి వ్యాధుల వ్యాప్తి మరియు సాంకేతిక దండయాత్ర అను మూడు ప్రధాన కారణాలుగా ఉన్నవి .

### పర్యావరణసంక్షోభంలో మానవుడు

ప్రకృతి నియమాలకు విరుద్ధంగా అడవులను విచక్షణారహితంగా నరికివేయడం కాలుష్యం గ్రీన్‌హౌస్ వాయువులఉద్గారాలు రేడియోధార్మికవ్యర్థాలు భూవినియోగ విధానాల్లో మార్పులు మరియు భూకంపాలు , సునామీలు అగ్నిపర్వతాల భారీవిస్ఫోటనాలు భూతాపం ఎల్ నినో లానినా , భూఅతిశీతల ప్రభావం ( గ్లోబల్ డిమ్మింగ్ ) హీట్ వేవ్స్ వంటి ప్రకృతి వైపరిత్యాలతో పాటు విషవాయువుల లీకేజీ అణుపేలుళ్ల వ్యవసాయంలో అపరిమిత రసాయనఎరువులు పురుగుమందుల వినియోగం , గాలి నీరు భూమి కాలుష్యాల తీవ్రత వంటి నిర్లక్ష్యపు చర్యలు భూమిపై వేగవంతమైన పర్యావరణ విధ్వంసానికి కారణమవుతున్నాయి. భూతాపం కారణంగా మంచు హిమనినదాలు కరుగడం వల్ల తీరప్రాంత దేశాలలో మిలియన్ల మంది ప్రజలు పర్యావరణ శరణార్థులుగా మారుతారు . ఋతువులు గతి తప్పుతున్నాయి . మండుటెండలో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలంలో ఎండలు వవిపరీతంగా కాస్తున్నాయి . నదులు ఎండిపోయి నీరు దొరకదు . తీవ్రమైన వరదలు , వర్షాలు కలుగుతున్నాయి . కరోనా వంటి అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా ప్రతి సంవత్సరం భూమి నుండి సుమారు పదివేల జీవ జాతులు అదృశ్యమవుతున్నాయి . ప్రముఖ అమెరికన్ పర్యావరణవేత్త డా. షన్నాస్వాన్ తన తాజాపుస్తకం కౌంట్ డౌన్ లో పేర్కొన్నట్లు మనం నిత్యం ఉపయోగించే ఉత్పత్తులలో పాలీఫ్లోరోఅల్కైల్స్ థాలేట్స్ మరియు బిస్ఫినాల్ వంటి ప్లాస్టిక్ విష రసాయనాల కాలుష్యం వల్ల పునరుత్పత్తి సామర్థ్యం (ఫెర్టిలిటీ కెపాసిటీ ) మానవులలో తగ్గిపోయి 2045 నాటికి మానవ మనుగడకు ముప్పు ఏర్పడనున్నది . 21వ శతాబ్దంలో బయోటెక్ మరియు ఇన్ఫోటెక్ కలయిక వల్ల ఎదురయ్యే సవాళ్లలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్ డేటాసైన్స్ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మెషీన్ లెర్నింగ్ బయోఇంజినీరింగ్ టెక్నిక్స్ మరియు ఆటోమేషన్ వంటి టెక్నాలజీ ముసుగులో జరుగుచున్న అణుయుద్ధాలు , రసాయనఆయుధాల దాడి, సూక్ష్మజీవులతో దాడి ( బయోవార్) సైబర్ దాడి , ఫుడ్ టెర్రరిజం , అగ్రో టెర్రరిజం వల్ల వర్తమాన భవిష్యత్తులో పర్యావరణానికి మానవాళికి పెనుప్రమాదం పొంచి ఉంది. పర్యావరణ సానుకూల నిర్ణయాలలో ప్రపంచ దేశాల్లో భారత్ పర్యావరణ దార్శనికత మహోన్నతమైనది ఉంది .

### భారతపర్యావరణ వ్యూహాత్మకగమనాలు

భారతీయులు అనాది నుండి ప్రకృతి ప్రేమికులు . వేదకాలం నుండి మానవులు ప్రకృతితో విలీనమై సామరస్యంగా జీవించేవారు . ప్రకృతిలోని మొక్కలను , జంతువులను అగ్ని నీరు గాలి భూమి లను దేవతలకు సింబాలిక్ గా భావించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడేవారు . అధర్వణ వేదంలో పర్యావరణ పరిరక్షణ గురించి... " మాతా భూమి పుత్రోహం పృథ్వి వ్యా: పర్జన్య : " అని పేర్కొనబడింది పర్యావరణానికి హాని కలిగించవద్దు నీరు మరియు వృక్షజాలానికి హాని కలిగించవద్దు , భూమి నా తల్లి నేను ఆమె పుత్రున్ని జలాలు తాజాగా ఉండు గాక , చెట్లను నరికివేయవద్దు ఎందుకంటే అవి కాలుష్యాన్ని తొలగిస్తాయి అని చక్కగా వివరించబడింది . భూమి మనది కాదు మనం భూమికి చెందిన వాళ్ళం అనే పర్యావరణతాత్విక నీతితో ఆనాటి నుండి మానవుడు ప్రకృతిని కాపాడుచున్నాడు . ప్రాచీన మధ్య యుగాలలో పర్యావరణ పరిరక్షణ భావనాత్మక అంశంగా ఉండేది . కానీ ఆధునిక యుగంలో పారిశ్రామిక విప్లవం తరువాత సాధనాత్మక అంశంగా మారింది . ఈ క్రమంలో మన భారత ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు వాతావరణ మార్పులు కాలుష్యం వనరుల దుర్వినియోగంవంటి సవాళ్ళను ఎదుకోర్కొనేందుకు అనేక వినూత్న పర్యావరణ చట్టాలు వ్యూహాత్మక కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రపంచ దేశాల్లో ముందున్నది . భారత పర్యావరణ పరిరక్షణచట్టం- 1986 జల కాలుష్యనివారణ చట్టం- 1974 జాతీయ వన్యప్రాణుల సంరక్షణ చట్టం- 1983 లతో పాటు ఎకోమార్క్- 1991 నేషనల్ గ్రీన్ కార్ప్- 2001 మంగ్రోవ్స్ ఫర్ ది ఫ్యూచర్- 2006 నేషనల్ క్లీన్ ఎనర్జీ ఫండ్- 2010 నేషనల్ ఎలక్ట్రికల్ మొబిలిటీ మిషన్-2013 స్వచ్ఛ భారత్ అభియాన్- 2014 జలజీవన్ మిషన్- 2019 అటల్ భూజల్ యోజన- 2019 పిఎం కుసుమ్- 2019 పిఎం మత్స్య సంపద యోజన- 2019 నగర వన్ యోజన- 2020 అమృత్ ధరోహర్ యోజన- 2023 జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ - 2023 పియం ప్రాణం -2023 మిషన్ లైఫ్- 2022 గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రాం -2023 నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం -2023 పియం సూర్య ఘర్ యోజన-2024 మిష్టి ప్రోగ్రాం- 2025 న్యూక్లియర్ ఎనర్జీ మిషన్- 2025 తదితర జాతీయ పర్యావరణ అవిష్కరణలతో భవిష్యత్ తరాల కోసం ఆరోగ్యవంతమైన హరిత భారతం ( గ్రీన్ ఇండియా ) ను అందించడం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయుచున్నవి . ఇందుకు ప్రజలలో విద్యార్థులలో హరితపర్యావరణవాదాన్ని ( గ్రీన్ ఎన్విరాన్మెంటలిజం ) బలంగా పెంపొందించవలసిన అవసరం ఉంది. ప్రజలలో పర్యావరణనీతి పర్యావరణవిలువ భూవినియోగవిచక్షణ జీవవైవిధ్యం జీవావరణం జీవాసక్తి ( బయోఫిలియా ) భావనలను పెంపొందించే సమ్మిళిత ప్రయత్నమే పర్యావరణవాదం . మానవుడు ప్రకృతిని జయించాలనే పేరుతో పర్యావరణవిధ్వంసానికి పాల్పడటమంటే తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కోవడమే అవుతుంది . కనుక పర్యావరణ పరిరక్షణకు వాయు కాలుష్యాన్ని నివారించాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలి . హరితహారం ట్రీమిత్ర ట్రీహగ్గింగ్ వంటి కార్యక్రమాల ద్వార చెట్లను విరివిగా పెంచాలి. పరిశుభ్రమైన పరిసరాలు మరియు పర్యావరణాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకున్న స్వచ్ఛ భారత్ అభియాన్ లాంటి కమ్యునిటీ క్లీన్ %-%అప్ కార్యక్రమంలో ప్రజలు నిరంతరం పాల్గొనాలి . త్రీ ఆర్స్ (తగ్గించడం , పునర్వినియోగం చేయడం , రీసైకిల్ చేయడం) సూత్రాన్ని అనుసరించాలి . ప్రతి వ్యక్తి పర్యావరణ జీవనశైలిలో భాగం కావాలి. ప్రజలకు విద్యార్థులలో పర్యావరణ అక్షరాస్యత ద్వార హరితపర్యావరణవాదాన్ని పెంచాలి . స్థానికత మరియు స్థానిక జీవన సంస్కృతులను పరిగణనలోకి తీసుకోవాలి. పౌరులందరూ " ప్రపంచంగా ఆలోచించండి - స్థానికంగా వ్యవహరించండి" అనే పదాలకు కట్టుబడి ఉండాలి . భూమిని ప్రకృతిని మరియు పర్యావరణాన్ని రక్షించడంలో విజ్ఞత మరియు విచక్షణను పాటించడం వల్ల పర్యావరణ సంక్షోభాన్ని నివారించి హరిత ప్రపంచాన్ని నిర్మించగలం .

# నిరుపేద ప్రతిభా విద్యార్థి విద్యకు వెస్సో సహాయం




విజయవాడ జూన్ 4 (నగరనిజం న్యూస్ )విజయవాడ నివాసి పరసా నాగలక్ష్మి గత తొమ్మిది సంవత్సరాలుగా తన కుటుంబాన్ని ఒంటరిగా పోషిస్తున్నారు. ఆమె భర్త కృష్ణ లారీ క్లీనర్‌గా పని చేస్తూ. కొన్ని సంవత్సరాల క్రితం కుటుంబాన్ని వదిలిపెట్టి ఇంటి నుండి పోయి, అప్పటి నుంచి ఎటువంటి కుటుంబ బాధ్యతను తీసుకోలేదు.నాగలక్ష్మి తన ఇద్దరు కుమారులను పోషించేందుకు, ఏపీ ట్రాన్స్కోలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టి బాబు రాధాకృష్ణ ప్రసాద్ ఇంటిలో (మరి కొన్ని ఇళ్లతో పాటు) పనిమనిషి గా పని చేస్తున్నారు. ఆమె పెద్ద కుమారుడు ప్రతాప్(15) తెలివైనవాడు, కష్టపడే విద్యార్థి. అతను ఇటీవల తన పదో తరగతిని అత్యుత్తమంగా 600లో 565 మార్కులతో పూర్తి చేశాడు.విద్యలో ఉన్న ప్రతిభను గుర్తించిన రాధాకృష్ణ ప్రసాద్, గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ ఇద్దరు పిల్లల విద్యకు ఎంతో ఉదారంగా సహాయపడుతున్నారు.ఇప్పుడు ప్రతాప్ ఐఐటీ మెయిన్స్‌కు సిద్ధమవాలని ఆశపడుతున్నాడు. అయితే, ప్రవేశానికి కావలసిన ఖర్చు నాగలక్ష్మికి గాని, రాధాకృష్ణ ప్రసాద్ కు గాని అందని స్థాయిలో ఉంది. అనేక మార్గాలను అన్వేషించిన తర్వాత, విజయవాడలోని శరత్ చంద్ర కాలేజీ, ప్రతాప్ ప్రతిభను మరియు ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (పుస్తకాలు, యూనిఫామ్ సహా) కోసం రూ. 71,000/-ల రాయితీ ఫీజు ప్రకటించింది.ఇప్పటికే రాధాకృష్ణ ప్రసాద్ ఈ కాలేజ్ కు రూ.10,000/-ల అడ్వాన్స్ చెల్లించి, ప్రతాప్‌కు బ్రిడ్జ్ కోర్సు మొదలు పెట్టే అవకాశం కల్పించారు. ఇప్పుడు మిగిలిన రూ.61,000/- కోసం రాధాకృష్ణ ప్రసాద్ వెస్సో ట్రస్ట్ ను సంప్రదించి, ప్రతాప్‌కు సహాయం చేయమని విజ్ఞప్తి చేయడంతో ట్రస్టీలు తమ స్నేహితుల సహకారంతో ప్రతాప్ చదువుకు సహాయపడడానికి చొరవ తీసుకొన్నారు. వెస్సో ట్రస్ట్ కోశాధికారి టేకి వివిడి వరప్రసాద్ మరియు టి బి రాధాకృష్ణ ప్రసాద్ కాలేజ్ పర్యటించి, గౌరవ దాతల నుండి అందిన మొత్తం రూ. 70,000/-లో, రు. 61,000/-లు శరత్ చంద్ర కాలేజ్ కు ట్యూషన్ ఫీజు, పుస్తకాలు, మరియు యూనిఫామ్ నిమిత్తం చెల్లించారు. మిగిలిన నిధి రు. 9,000/- విద్యార్థి భవిష్యత్తు అవసరాలకు (పరీక్ష ఫీజు, ఇతరాలకు) చెల్లిస్తామని వెస్సో కోశాధికారి వరప్రసాద్ తెలియజేస్తూ, ఒక పేద విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తును ఇచ్చేందుకు ముందుకు వచ్చిన గౌరవ దాతలు అందరికి పేరుపేరునా వెస్సో ట్రస్ట్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లను 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలి

- రాజకీయ పార్టీలు - ప్రతి పక్షాలు బి.సి.లకు మద్దతు ఇవ్వాలి.
- ఉద్యమాలకు సిద్దంగా యుండండి- కుల సంఘాలు పిలుపు
- ముఖ్యమంత్రి లేఖ రాసిన 14 కుల సంఘాలు



హైదరాబాద్ జూన్ 4 (నగరనిజం న్యూస్ ) స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని లేకపోతే పెద్ద యెత్తున ఆందోళన చేస్తామని ఊరు వాడ లో ఉద్యమం చేస్తామని రాజ్యసభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ఒక వేళ పెంచకపోతే గ్రామ స్థాయి నుంచి ఉద్యమాలకు సిద్దంగా యుండాలని బి.సి ప్రజలకు పిలుపు నిచ్చారు. 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలని ఈ రోజు విద్యానగర్ బి.సి భవన్ లో 14 బి.సి సంఘాలు సమావేశమై ముఖ్యమంత్రికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.వాస్తవంగా దాదాపు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇది పరిష్కారం కాకుండా పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళ్ళడం న్యాయం కాదు. ప్రతి పక్ష పార్టీలు బి.సి రిజర్వేషన్ల విషయంలో తమ వైఖరి ప్రకటించాలని కోరారు.బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం అసెంబ్లీలో చట్టం చేశారు. కానీ దీని ప్రకారం ఇంతవరకు ప్రభుత్వ జిఓ జారీ కాలేదు. అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత కేంద్రముకు పంపుతామని ప్రకటనలు వెలువడ్డాయి కానీ ఇంతవరకు దాని అతి-గతి తెలియడం లేదు. వాస్తవంగా రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. కానీ ముక్యమంత్రి కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చేస్తున్నారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుంది 42 శాతం కు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఒక్కొక్కసారి ఒక రకమైన ప్రచారం చేస్తున్నారు. ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు పెంచనున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇంకోసారి పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేస్తున్నారు. పార్టీ పరంగా టికెట్లు వద్దు ఆ బిక్షం వద్దు హక్కు కావాలి. "హక్కు యుంటి అన్నీ పార్టీ టికెట్లు ఇస్తారు. పార్టీ పరంగా ఇస్తే అన్యాయం జరుగుతుంది. ఒక్కక్క పార్టీ ఒక చోట ఇస్తే అగ్రా కులాలకు డబ్బుతో బి.సి.లు పోటీ పడలేరు. ముక్తకంఠంతో బీసీలందరూ కోరేది ఒకటే 42 శాతం కు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలి. 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వానికి ఎలాంటి అవరోధాలు లేవు.స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 73-74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ణ%6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చింది. దీని ప్రకారం అసెంబ్లీలో చట్టం చేశారు. దీని ప్రకారం జిఓ తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం యుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీలో చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు %జుఔ% కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాలలో చూస్తే గెలిచే అవకాశం యుంది చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోదాలు లేవు. కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తుంది. కావున తమరు జోక్యం చేసుకొని వెంటనే జిఓ తీసి ఎన్నికలు జరుపాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఒక వేళ ఎవరైనా కోర్టుకు వెళితే గట్టిగా వాదిస్తే కేసు గెలుస్తుంది. ఒక వేళ కేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు. ప్రజా ఉద్యమాల ద్వారా రాడో పేడో బి.సి సంఘాలు చూసుకుంటారు. జి.ఓ తీసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం...ఇక విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెంపుకు కచ్చితంగా రాజ్యాంగ సవరణ చేయవలసి ఉంటుంది. తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి కేంద్రానికి పంపి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలి. ఇందుకోసం తమరు కృషి చేయాలి. విద్యా, ఉద్యోగాలపై 50% సీలింగ్ సుప్రీం కోర్టు విదించింది. కావున తమరు అసెంబ్లీలో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి - రాజ్యసభ సభ్యుడు %ద% జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యజాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రామ్మూర్తి గౌడ్, రామకోటి, జిల్లా నరేందర్ నిఖిల్ తదితరులు

# జవహర్ బాల్ భవన్ మరియు రెడ్ క్రాస్, హైదరాబాద్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ - 2025 ముగింపు వేడుకలు



హైద్రాబాద్ జూన్ 4 (నగరనిజం) జవహర్ బాల్ భవన్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ సంయుక్తంగా సమ్మర్ క్యాంప్ -2025 ముగింపు వేడుకల ను నాంపల్లిలోని జవహర్ బాల్ భవన్, పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి, ఏసిపి సి. హెచ్ యస్. వి కృష్ణా, సీసీఐ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఏ. వి రావు, జవహర్ బాల్ భవన్ డైరెక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ ఇందిర, యూత్ రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ కన్వీనర్ మణిదీప్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు గత 45 రోజుల నుంచి డ్రాయింగ్, పెయింటింగ్ మరియు కల్చరల్ విభాగంలో మెలకువలను నేర్చుకుని ఒక పండగ వాతావరణం వచ్చే విధంగా స్టేజి మీద ప్రదర్శించడం జరిగింది. ఈ సమ్మర్ క్యాంపులో పిల్లలకు మొదటి, రెండు, మూడు బహుమతులను ప్రధానం చేసి, వాళ్లు పార్టిసిపేట్ చేసినందుకు వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ కూడా అందించడం జరిగింది. కరోనా మహమ్మారి చాప కింద నీరులా విస్తరిస్తున్నందున, జాగ్రత్త చర్యలో భాగంగా క్యాంపులో పార్టిసిపేట్ చేసిన పిల్లలు మరియు వారి తల్లిదండ్రులకు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ మాస్కులను పంపిణీ చేయడం జరిగింది. అంతేకాకుండా అంతర్జాతీయ వాతావరణ దినోత్సవం జూలై 5వ తేదీని పురస్కరించుకొని పబ్లిక్ గార్డెన్స్ లో మొక్కలు నాటడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా ఒక్కొక్క మొక్కను నాటి మొక్కలు సంతతిని గణనీయంగా పెంచాలని, మొక్కలను పెంచడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించడంతో పాటు మనం అందరం కూడా ఆరోగ్యంగా ఉంటామని చైర్మన్ భీమ్ రెడ్డి గారు తెలియజేశారు. అయితే ప్రతి ఒక్కరు కూడా ఒక్కొక్క మొక్కను నాటి రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖకు ఒక ఫోటోను వాట్సప్ సందేశంగా పంపాలని తద్వారా రెడ్ క్రాస్ నిర్వహించే ఏజీఎం సమావేశంలో వారికి ప్రత్యేకమైన బహుమతులను కలెక్టర్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు జ్యోతి, పి. ఆర్. ఓ మహమ్మద్ రియాజుద్దీన్, ఆసిఫ్ నగర్ మండల కన్వీనర్ రవికుమార్, షేక్ పేట కన్వీనర్ కుడిచెర్ల రమేష్ మరియు జవహర్ బాల్ భవన్ టీచర్స్ వరలక్ష్మి, కృష్ణ, రాజేశ్వరి, జనని, విజయలక్ష్మి, కృష్ణప్రియ, రమాదేవి, వెంకటేశ్వరి మరియు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ఆఫీస్ కార్యాలయ సిబ్బంది వెంకట్, సత్యలక్ష్మి, సత్యనారాయణ, శ్రీను గోపాల్ మరియు రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉద్యమకారులకు అండగా ఉంటా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు








ఖమ్మం: జూన్ 4, ( నగర నిజం బ్యూరో ):కొత్తగూడెం తెలంగాణ ఉద్యమకారుల కు అండగా ఉంటామని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన 2వ రోజు జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలువురు ఉద్యమకారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటామని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయన్ని శాలువాతో సన్మానించి సత్కరించారు. పాల్వంచ కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్షులు రాజు గౌడ్, కోశాధికారి లింగమూర్తి,రోశయ్య చౌదరి,ఖమ్మం ప్రజానాట్య మండలి జనరల్ సెక్రటరీ సదానందం, వ్యాఖ్యాత నర్సింహా కుమార్ పలువురు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండల నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన లూథర్ విలియమ్స్



ఖమ్మం: జూన్ 4, ( నగర నిజం బ్యూరో ): తిరుమలాయపాలెం నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన లూథర్ విలియమ్స్ వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ వారితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ కిరణ్ ఇజ్రాయిల్ వెన్నాం సుధాకర్ రెడ్డి మిరియాల విక్రం రెడ్డి పోలేపొంగు నరసింహారావు తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ఫ్ చెక్‌లను అందజేసినా కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,



ఖమ్మం: జూన్ 4, ( నగర నిజం బ్యూరో ):పాలేరు నియోజక వర్గం తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసులో ,నేలకొండపల్లి మండలం నాచెపల్లి గ్రామస్తులు వాగదాని పుల్లయ్య,కొయ్య మాస్టర్ భానుకిరణ్ , దొండా రమ్య ,కళ్లెం వర్షిత,లకు నాచేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంద్రా నాగ ప్రసాద్ మాజీ ఎంపిటిసి రామకృష్ణ, గారపాటి లక్ష్మి నారాయణ ముఖ్య అతిథి నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు ఇంకా తదితరులు సి ఎం ఆర్ ఫ్ చెక్ లను అందజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: జూన్ 4, ( నగర నిజం బ్యూరో ):ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని సత్యనారాయణపురం టి సి వి ఫంక్షన్ హాల్ నందు ఈ రోజు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని 520 మంది ఎదులాపురం మున్సిపాలిటీ డివిజన్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి .ఈ సందర్భంగా లబ్ధిదారులు చాలా సంతోషంతో హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు,క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి,మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్,ప్రభుత్వ అధికారులు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఎదులాపురం మున్సిపాలిటీ 32 డివిజన్ల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం వల్లనిరుద్యోగుల ఉపాధికి ఊతం

- **జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కప్పాటి పాండురంగా రెడ్డి**



కందుకూరు,జూన్ 4(నగర నిజం) : కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రాజీవ్ యువ వికాసం వల్ల నిరుద్యోగ యువతకు ఊతం అవుతుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక పదేండ్లలో గత బిఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వలేదని,ఏడాదికి ఒకటో,రెండో ఇచ్చినా అందులో కొన్ని పేపర్‌లీక్స్‌తో వాయిదాపడుతూ వచ్చాయని ఆరోపించారు.దీంతో ప్రత్యేక రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలు అడియాశలే అయ్యాయని,మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు గత బిఆర్ఎస్ సర్కారుకార్పొరేషన్ రుణాలను కూడ ఇవ్వలేదని ఆయన దుయ్యబట్టారు. అటు ఉద్యోగాలు,ఉపాధి లేక నిరుద్యోగుల జీవితాలు నీరుగారిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంకణం కట్టుకున్నదని అన్నారు.ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు రాజీవ్ యువ వికాసం పథకంను తీసుకొచ్చిందని,ఈ పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ ఇతర వెనుకబడిన వర్గాల యువతకు ఆర్థిక సహాయం అందించాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.గతానికి భిన్నంగా 50 వేల నుంచి 4లక్షల వరకు సాయం అందించేందుకు సర్కారు నిర్ణయించిందని పేర్కొన్నారు.నిరుద్యోగులపై భారం లేకుండా గతంలో ఉన్న సబ్సిడీని రివర్స్ చేసి70 శాతం ప్రభుత్వం,30 శాతం లబ్ధిదారుడు భరించేలా విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నదని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 8 వేల కోట్లు కేటాయించిందని ఆయన తెలిపారు.నిరుద్యోగులనుంచి దరఖాస్తులను ఆహ్వానించిందన్నారు.కాంగ్రెస్ కార్యకర్త అయినా సరే అర్హత ఉంటేనే సాయం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారనిఆయన తెలియజేశారు.ఈ సాయంతో నిరుద్యోగ యువత తమ కాళ్లపై తాము నిలబడి అటు తన కుటంబానికి,రాష్ట్రానికి వెన్నుదన్నుగా నిలిచేలా తెలంగాణ కాంగ్రెస్ సర్కారు అడుగులు వేస్తున్నదని అన్నారు.రాజీవ్ యువ వికాసం స్కీమ్‌తో 5 లక్షల మంది నిరుద్యోగు యవకులు వ్యాపారస్తులుగా మారితేరాష్ట్ర జిడిపి కూడా గణనీయంగా పెరుగనతుందని ఆయన అన్నారు.

## ఆక్రమణకు గురవుతున్న కుంటను,కబ్రస్తాన్ స్థలాన్ని కాపాడాలని కందుకూరు తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్



కందుకూరు,జూన్ 4(నగర నిజం) : కందుకూరు మండల పరిధిలోని బాచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పెరుగుగూడలోని ఉన్న బచకుంట సర్వేనెంబర్ 8లో ఉందని,అదేవిధంగా 22 లోని సర్వే నెంబర్లు మైనార్టీలకు చెందిన కబ్రస్తాన్ ఉందని మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ తెలిపారు.పైన తెలిపిన బచకుంట, కబ్రస్తాలను కాపాడాలని వాటికి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని ఆక్రమణకు గురి కాకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని స్థానిక తహశీల్దార్ గోపాల్ కు ఆయన ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలసి బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,బాచకుంటను,కబ్రస్తాన్నను ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కుంటకు,కబ్రస్తాన్లకు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని తమ గ్రామస్తులతో తహాసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.అవి ఆక్రమణకు గురి కాకుండా అధికారులు వచ్చి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,థామస్ రెడ్డి,కె.శ్రీశైలం,నరసింహ,రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం ప్రసాద్‌కు జన్మదిన శభాకాంక్షలు తెలిపిన మొయినాబాద్ కాంగ్రెస్ నాయకులు



**మొయినాబాద్ జూన్ 04 (నగరనిజం): తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం జన్మదినం సందర్భంగా మొయినాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు, చేవెళ్ల ఇన్చార్జీ భీమ్భరత్తో కలిసి గడ్డం ప్రసాద్కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో మొయినాబాద్ మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్, వెంకటాపూర్ మహేందర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మానయ్య, నాయకులు మోత్కువల్లి రాములు, కొత్త జైపాల్ రెడ్డి, మాడి వెంకట్రెడ్డి, ఆయా గ్రామాల నాయకులతో కలిసి గడ్డం ప్రసాద్కుమార్ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.**

## సివిల్స్ ర్యాంకర్ భరద్వాజ్‌ను ఘనంగా సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి జూన్ 4 నగర నిజం షాద్ నగర్ పట్టణానికి చెందిన మాజీ సీపీడీఓ నాగమణి కుమారుడు భరద్వాజ్ సివిల్స్ ఫలితాలలో 905 ర్యాంక్ సాధించిన సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ,కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. షాద్ నగర్ పట్టణం చెందిన వారు ఐఏఎస్ గా, గ్రూప్ వన్ లో కూడ సెలెక్ట్ కావడం సంతోషకరమని అన్నారు. యువత భరద్వాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో షాద్ నగర్ ప్రాంతానికి చెందిన విద్యార్థులు సివిల్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించడం చాలా అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,కేశం పెట్ మాజీ జడ్పీటీసి విశాల శ్రవణ్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, నేతలు కృష్ణ రెడ్డి,కొంకళ్ళ చెన్నయ్య, అగ్గనూర్ బస్వ, శ్రీశైలం గౌడ్,రాజు నాయక్, విజయ్ కుమార్ రెడ్డి, బుచ్చయ్య, కొప్పునూరి ప్రవీణ్, దిలీప్,మున్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఇంటర్ ప్రథమ సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభం





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ ,4,(నగర నిజం): స్థానిక బాలుర ఎడ్యుకేషన్ హబ్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, గజ్వేల్ పరిసర ప్రాంతాల్లోని 10వ తరగతి పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీ శ్రీనివాస్ గౌడ్ గారు తెలిపారు. అనుభవజ్ఞులైనటువంటి అధ్యాపకులు,విశాలమైన తరగతి గదులు, దూర ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి, ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు స్కాలర్షిప్ సౌకర్యం ఉందని తెలిపారు. మార్చి 2025 వార్షిక పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల జిల్లాలోనే అత్యధిక ఉత్తీర్ణతా శాతం సాధించిందని, ఈసారి కూడా మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని తెలిపారు

## ఘనంగా కబడ్డీ క్రీడాకారుడు బాలకృష్ణ జన్మదిన వేడుక



జగదేవపూర్ మండలం ,జూన్, 4,(నగరనిజం): మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద స్థానిక గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కబడ్డీ క్రీడాకారుడు బాలకృష్ణ జన్మదిన వేడుకలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శాలువతో సన్మానించికేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ శాఖ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ కనకయ్య, మాజీ వార్డు సభ్యులు మహేష్, గణేష్, హాలీం, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఇస్మాయిల్, అడ్డు, మచ్చబాబు, బచ్చలి భాస్కర్, దండే భాస్కర్, తోటి కబడ్డీ మిత్రులు హరి, కార్తీక్, శ్రీను,సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## కప్పపహాడ్‌లో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించండి

- **98 ఎకరాల మిగులు భూమిని పేదలకు పంచాలి**
- **సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సీఎచ్.బుగ్గరాములు**
- **పట్నం డిప్యూటీ తహాశీల్దార్ కు సీపీఐ(ఎం) వినతి**



ఇబ్రహీంపట్నం, జూన్ 4 ( నగరనిజం ) : కప్పపహాడ్ గ్రామంలోని 98 ఎకరాల మిగులు భూమిని పేదలకు పంచాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కప్పపహాడ్ గ్రామంలో రెవెన్యూ భూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో సీపీఐ(ఎం) నాయకులు భూ సమస్యలు పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య మాట్లాడుతూ... కప్పపహాడ్ గ్రామంలో 98 ఎకరాల బినామీ భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా భూ పోరాటం చేసి స్థానిక ఇబ్రహీంపట్నం కోర్టు, జిల్లా కోర్టు, సుప్రీంకోర్టులో కూడా ఈ భూమికి సంబంధించిన 50బి ని రద్దు చేస్తూ ప్రజలకే తీర్పు వచ్చిన ప్రభుత్వం అధికారులు మాత్రం పేదలకు భూమి పంచాలని అధికారులకు మొరపెట్టుకున్న కాలయాపన చేయడం సరికాదన్నారు. సీపీఎం పార్టీగా ఈ భూమిపైనే అనేక పోరాటాలు చేసి జైలు జీతం గడిపిన సందర్భంగా ఈ భూమి కోర్టు తీర్పు ప్రజలకు అనుకూలంగా రావడం జరిగిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో కూడా ఈ సమస్యను పరిష్కరించలేదన్నారు. గత ప్రభుత్వంలో పలు మార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం శూన్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కప్పపహాడ్ సర్వే నెంబర్ 104లో 25 మంది రైతులకు 2005లో అసైన్మెంట్ పట్టాలు ఇచ్చిన వారికి ఆన్ లైన్ లో పొందుపరచలేదని, కనుక వెంటనే ఆన్ లైన్ లో పొందుపరిచి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. భూ సదస్సులో వచ్చిన భూ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆర్భాటంగా భూసదస్సు నిర్వహించిన సమస్యలు నేటికీ పరిష్కరించకుండా ఉందన్నారు. అలా కాకుండా మండలంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. భూ సమస్యలు పరిష్కరించి పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కన్వీనర్ ప్రభుదాస్, శాఖ కార్యదర్శి విగ్నేష్, సీపీఎం నాయకులు దాసు, సురేష్, బిక్షపతి, దాసు, స్వామి, రవి, జంగయ్య, సురేష్, యాదయ్య, చెన్నయ్య, సత్యనారాయణ, పర్వతాలు, ఆనంద్, మహంకాళి, సంజీవ, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ , 4,(నగర నిజం): ఇందిరా పార్క్ చౌరస్తాలో వివిధ గ్రామాల నుండి వచ్చిన వాహనదారులకు ప్రజలకు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, రాంగ్ సైడ్ డ్రైవింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మరియు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దుమానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయిఈ సందర్భంగా గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాదం చిన్నదైనా పెద్దదైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందన్నారు. ఇంట్లో ఇంటి యజమాని రోడ్డు ప్రమాదంలో జరగదానిది ఏదైనా జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు.మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. అతివేగము రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు, మరియు ట్రాఫిక్ సిబ్బంది వివిధ గ్రామాల నుండి వచ్చిన వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# తట్టేపల్లిలో...తాండూర్ ఎక్సైజ్ పోలీసులు, డీటీఎఫ్ వికారాబాద్ బృందం తనిఖీలు

- గంజాయి సేవించే వ్యక్తి రిమాండ్
- తాండూర్ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 4 ::::తాండూర్ (తట్టేపల్లి)లో గంజాయి సేవించే వ్యక్తిని బుధవారం రిమాండ్ కి తరలించారు. తాండూర్ ఎక్సైజ్ పోలీసులు, ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం తట్టేపల్లికి చెందిన 52 సంవత్సరాల మహ్మద్ మియా గంజాయిని తెచ్చుకుని సేవిస్తున్నాడు. ఈ క్రమంలో సమాచారం అందుకున్న తాండూరు ఎక్సైజ్ పోలీసులు, డీటీఎఫ్ వికారాబాద్ బృందం తనిఖీలు నిర్వహించారు. నిందితుడి ఇంట్లో 125 గ్రాముల ఎండు గంజాయిని గుర్తించడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా గంజాయిని కలిగి ఉన్నందుకు మహ్మద్ మియా అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించారు. తనిఖీలలో ఎక్సైజ్ ఎస్ఐలు ఆదిశేష రెడ్డి, నిజాముద్దీన్, సిబ్బంది భీమయ్య, రవికిషోర్, రవికిరణ్, కుమార్, విష్ణు, శివప్రసాద్, హన్మంతు, ఆసీఫా భేగం, రాధిక, మహేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తప్పవు

- కానిస్టేబుల్ రాజు కుమార్ పై సస్పెషన్ వేటు.
- జిల్లా ఇన్చార్జి ఎస్పీ యం. రాజేష్ చంద్ర వెల్లడి



మెదక్ బ్యూరో/ నగర నిజం : తిమ్మక్కపల్లి సమీపంలో రెండు టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు, మెదక్ రూరల్ ఎస్సై మురళి తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. ఎదురుగా వస్తున్న రెండు టిప్పర్లను ఆపి, వాటిలో ఇసుక రవాణాకు సంబంధించిన వే బిల్లులను చూపించమని డ్రైవర్లను అడిగారు. కానీ వారు ఏవిధమైన పత్రాలు చూపించలేదు. ఈ సమయంలో కుల్చారం పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ రాజు కుమార్ అక్కడికి వచ్చి, ఎస్సై మురళి విధులకు అడ్డంకులు సృష్టించారు. అక్రమ ఇసుక రవాణాదారులకు మద్దతుగా వ్యవహరించడం, వాహనాలకు ఎస్కార్ట్ లా సహకరించడంపై ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, మెదక్ జిల్లా ఇన్చార్జి ఎస్పీ యం. రాజేష్ చంద్ర సంబంధిత కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ....''విధుల్లో నిబద్ధతతోపాటు నైతిక విలువలు పాటించాలి. అనైతిక చర్యలు, నిర్లక్ష్యము, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సహకరించే వారిని ఉపేక్షించము. అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవు.''



**హైద్రాబాద్ జూన్ 4 (నగరనిజం న్యూస్ )భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ శాసనమండలి సభ్యులు మాగం రంగారెడ్డి మరణం పట్ల బిజెపి తమిళనాడు కర్ణాటక సహా ఇంచార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, తీవ్ర దిగ్ర్భాంతిని వ్యక్తం చేసారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనమండలి సభ్యులుగా కలిసి పని చేసాం. వారితో కలిసి పని చేయడం జరిగింది. మంచి మిత్రుడు దూరం కావడం బాధాకరమని పేర్కొన్నారువారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తూ వారికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు**

# పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో నిరంతర పర్యవేక్షణ

- పశువుల రవాణా విషయంలో వెటర్నరీ డాక్టర్ నిబంధనలు పాటించాలి. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- మెదక్ జిల్లా ఇంచార్జ్ ఎస్పీ. . రాజేష్ చంద్ర .



మెదక్ బ్యూరో/ నగర నిజం:ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఇంచార్జ్ ఎస్పీ, రాజేష్ చంద్ర మాట్లాడుతూ మెదక్ జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా, సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నాడు. చెక్ పోస్టులో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పశువులను రవాణాచేసి ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను కుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించాడు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పాడు. ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ, ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద అక్రమ రవాణా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ద్వేషపూరిత, రెచ్చగొట్టే మరియు అసభ్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపాడు. అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తామన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజిత వీరేందర్ గౌడ్




**షాద్నగర్ ప్రతినిధి జూన్ 4 నగర నిజం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ బుయ్యాని రజిత వీరేందర్ గౌడ్ పూలమాలు శాలువులతో ఘనంగా సన్మానించి. జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి కాసుల బాలరాజ్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, బుయ్యని సతీష్ గౌడ్, గొల్లపల్లి రాజు, బుయ్యని శ్రీనివాస్ గౌడ్, బుయ్యని శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.**

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,నాయకులు



**సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్‌లో పలువురు లబ్ధిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బుధవారంజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య,పలువురు నాయకులు,అధికారులు పూజా కార్యక్రమం నిర్వహించి,కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్), ఏఎంసి ఉపధ్యక్షుడు వినయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు,వీరభద్రేశ్వర ఆలయ ధర్మకర్త మండలి గువ్వ భీమన్న,రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదరినాథ్ పటేల్,ఎంపీడీఓ మసూద్ షరీఫ్,హౌసింగ్ ఏఈ సౌమ్య,పంచాయతీ కార్యదర్శి శివ శంకర్, పంచాయతీ కరోబర్ సత్యయ్య, పెద్దలు శంబుడి వీరన్న,సంగమేశ్వర్ పాటిల్,మంగ అశోక్ పటేల్,మోహన్,దుర్గేష్,చిల్లెళ్ల రాములు, ఇటికేపల్లి మాజీ ఎంపీటీసీ పండరీ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు దత్తు గౌడ్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.**

# రంగారెడ్డి జిల్లాలో "వికసిత కృషి సంకల్ప అభియాన్" కార్యక్రమం విజయవంతం



రంగారెడ్డి జిల్లా /నగరనిజం: రంగారెడ్డి జిల్లా బండ్లగూడ రైతు వేదికలో నేడు (2025 జూన్ 4 బుధవారం) "వికసిత కృషి సంకల్ప అభియాన్" విస్తృత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) రంగారెడ్డి జిల్లా మరియు కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రైతుల నుండి విశేష స్పందన లభించింది. బండ్లగూడ, గండిపేట, హిమాయత్‌సాగర్ గ్రామాల నుండి 437 మంది రైతులు, పాలమకోలు, పెద్దగోల్కొండ, శంషాబాద్ గ్రామాల నుండి 441 మంది రైతులు, గొల్లమూడి, కొత్తపాలెం, మేకగూడ గ్రామాల నుండి 383 మంది రైతులు పాల్గొన్నారు. మొత్తంగా 1261 మంది రైతులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వివిధ సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించబడింది.రైతులకు అధునాతన పంటల పద్ధతులు, తోటల సాగు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, కృత్రిమ మేధస్సు , ఆటోమేషన్, రోబోటిక్స్ తదితర సాంకేతికతల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. ఖచ్చితమైన సాగు, ఆటోమేటెడ్ నీటి పారుదల వ్యవస్థలు, పంటల ఆరోగ్యంపై నిఘా వంటి అంశాలు విశ్లేషణ చేయబడ్డాయి. మట్టిలో పోషకాల స్థితి తెలుసుకునే ఉద్దేశంతో మట్టి నమూనాలు సేకరించి శాస్త్రీయంగా పరీక్షించి, సమతుల్య ఎరువుల వినియోగంపై సూచనలు ఇవ్వనున్నారు. ఇది పంటల దిగుబడులను పెంచడంలో సహాయపడనుంది. అంతేగాక పశుపాలనలో ఆరోగ్య నిర్వహణ, పోషక మేత పంటల గురించి వివరించటం ద్వారా రైతులపై ఆర్థిక భారం తగ్గే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని డా. ప్రియ, డా. భార్గవి, డా. డి. సుధీర్, డా. ఎస్. దిలీప్, డా. గౌతమ్ వీర్ చౌహాన్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ అధికారి కవిత, శ్రీ రఘునాథ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ వ్యవసాయ పునరుజ్జీవనానికి, రైతుల ఆదాయ వృద్ధికి, స్వయం సమృద్ధి కలిగిన వ్యవసాయ సమాజ నిర్మాణానికి బలమైన మద్దతు లభించిందని నిర్వాహకులు తెలిపారు.

# ఏఐసీసీ నేత చల్లా వంశీచంద్ రెడ్డి జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ చేసిన షాద్నగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మామిడి ప్రవీణ్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి జూన్ 4 నగర నిజం: ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు షాద్ నగర్ నియోజకవర్గంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా షాద్నగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మామిడి ప్రవీణ్ రెడ్డి, టిపిసిసి రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు షాద్నగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖదీర్ కాంగ్రెస్ యువ నాయకులు అర్జున్ లక్ష్మణ్ తీగాపూర్ ఆంజనేయులు దిలీప్ శేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ అందజేశారు. జన హృదయ నేతగా వంశీచంద్ రెడ్డి ఇను సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి బాసటగా నిలుస్తూ యువతకు దిశా నిర్దేశం చేస్తున్న వంశీ చంద్ రెడ్డి ఈ పుట్టినరోజు సందర్భంగా ఆయురారోగ్యాలతో రాజకీయంగా కూడా మంచి ఉన్నతి సాధించాలని ఆయన అభిమానులు ఆశించారు.

# స్వయం ఉపాధి కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



మహబూబ్ నగర్ జిల్లా : నగర నిజం: జూన్ 4( ప్రతినిధి ఎర్రమను బాలరాజు )ఫస్ట్ నవరత్నాలు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వయం ఉపాధి 3 నెలల కోర్సులకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఫస్ట్ నవరత్నాలు పర్యవేక్షకులు గుండా మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో మహిళలకు వివిధ స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ తరగతులను సెట్విన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఫస్ట్ నవరత్నాలు శిక్షణా సెంటర్ లో పదవ తరగతి పాస్ లేదా ఫేయిల్ అయిన అభ్యర్థులకు ఉచితంగా కంప్యూటర్ (ఎంఎస్ ఆఫీస్), ఫ్యాషన్ డిజైనింగ్, గార్మెంట్ తయారీ, బ్యూటీషన్, మగ్గం వర్క్ కోర్సులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారని, ఇట్టి కోర్సులకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 15 న వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు 9440410459, 9441565895 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక



# తేనెటీగల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు



మేడిపల్లి,జూన్4నగరనిజం):తేనెటీగల పెంపకం ద్వారా రైతులకుఅదనపు ఆదాయం సమకూరుతుంది.ఇది కేవలం తేనె ఉత్పత్తితో ఆదాయాన్ని అందించడమే కాకుండా, వ్యవసాయ దిగుబడులను పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది అని రైతు సంక్షేమ సేవాసంఘంఅనుబంధరంగాల రాష్ట్ర అధ్యక్షులు కొలగాని హరి కృష్ణ అన్నారు. తేనెటీగల పెంపకంలో రైతులు పాటించే కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలుసరైన జాతి ఎంపిక: తెలంగాణ వాతావరణానికి అనుకూలమైన ఐరోపా తేనెటీగలు, దేశీ తేనెటీగలు వంటిజాతులనుఎంచుకోవచ్చు. తేనె పెట్టెలు: తేనెటీగలను పెంచడానికి ప్రత్యేకంగా రూపొందించిన చెక్క పెట్టెలను ఉపయోగించాలి. ఈపెట్టెలకు తేనెటీగలు లోపలికి, బయటికి వెళ్లడానికి తగిన రంధ్రాలు ఉండాలి. ఒక్కో పెట్టెలో దాదాపు 50,000 నుండి 1 లక్ష తేనెటీగలు, ఒక రాణి ఈగ, కూలీ ఈగలు, మగ ఈగలు ఉంటాయి. స్థలం ఎంపిక: తేనెటీగల పెంపకానికి వ్యవసాయపరంగా పెద్దగా విలువ లేని స్థలం కూడా సరిపోతుంది. పూలు పూసే మొక్కలు, పండ్ల తోటలు, కూరగాయల పొలాలు ఉన్న ప్రదేశంలో తేనె పెట్టెలను అమర్చడం వల్ల తేనెటీగలకు మకరందం పుష్కలంగా లభిస్తుంది.పరికరాలు: తేనె పెట్టెలు, పొగడబ్బా (తేనెటీగలు కుట్టకుండా అదుపు చేయడానికి), రక్షణ దుస్తులు, తేనె తీయడానికి చాకు వంటివి అవసరం.

**● నిర్వహణ:**

తేనెటీగలకు తగిన ఆహారం (పూల మకరందం, పుప్పొడి) అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.
తేనె పెట్టెలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.
తేనెటీగలకు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
తేనెటీగల సంఖ్య పెరిగితే, కొత్త పెట్టెలను ఏర్పాటు చేసి వాటిని విస్తరించుకోవచ్చు.

**● శిక్షణ:**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇతర ప్రభుత్వ సంస్థలు తేనెటీగల పెంపకంపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వీటిలో పాల్గొని మెళకువలు నేర్చుకోవడం చాలా అవసరం.

**● తేనెటీగల పెంపకం వల్ల రైతులకు కలిగే లాభాలు:**

తేనెటీగల పెంపకం రైతులకు కేవలం అదనపు ఆదాయాన్ని మాత్రమే కాకుండా, అనేక విధాలుగా లాభదాయకంగా ఉంటుంది:

**అదనపు ఆదాయం:**

తేనె, మైనం వంటి ఉత్పత్తుల విక్రయం ద్వారా రైతులకు స్థిరమైన అదనపు ఆదాయం లభిస్తుంది. మార్కెట్‌లో స్వచ్ఛమైన తేనెకు మంచి డిమాండ్ ఉంది. ఒక ఎకరంలో ఐదు తేనె పెట్టెలు అమర్చడం ద్వారా సంవత్సరానికి సుమారు 20 కిలోల తేనెను సేకరించవచ్చు. ప్రస్తుతం కిలో తేనె రూ. 450-500 పలుకుతుండగా, ఒక ఎకరం నుండి రూ. 9,000-10,000 వరకు ఆదాయం పొందవచ్చు.పంటల దిగుబడి పెరుగుదల: తేనెటీగలు పంటలలో పరపరాగ సంపర్కం చేయడానికి ఎంతగానో తోడ్పడతాయి.పొద్దుతిరుగుడు, నువ్వులు, ఆవాలు, కూరగాయలు, పండ్ల తోటలు వంటి పంటలలో తేనెటీగల వల్ల దిగుబడి 40% వరకు పెరుగుతుందని అంచనా. ఇది రైతుల ప్రధాన ఆదాయానికి తోడుగా ఉంటుంది.

**● తక్కువ పెట్టుబడి, తక్కువ వనరులు:**

తేనెటీగల పెంపకానికి ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలతో పోలిస్తే తక్కువ పెట్టుబడి, తక్కువ స్థలం అవసరం. భూసారంతో పని లేకుండా బంజరు భూముల్లో కూడా వీటిని పెంచవచ్చు.పర్యావరణ పరిరక్షణ: తేనెటీగలు జీవవైవిధ్యాన్ని కాపాడటానికి, పర్యావరణ సమతుల్యతను నిలుపడానికి కీలక పాత్ర పోషిస్తాయి. ఇది పర్యావరణానికి సానుకూల ప్రభావం చూపుతుంది.

**● ఉపాధి అవకాశాలు:**

తేనెటీగల పెంపకం ద్వారా సొంతంగా ఉపాధి పొందడమే కాకుండా, ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు.
విలువ ఆధారిత ఉత్పత్తులు: తేనె, మైనంతో పాటు రాయల్ జెల్లీ, ప్రొపోలిస్, పుప్పొడి వంటి విలువైన ఉత్పత్తులను కూడా తేనెటీగల ద్వారా పొందవచ్చు. వీటిని ఔషధాలు, సౌందర్య సాధనాల తయారీలో ఉపయోగిస్తారు.

**● ప్రభుత్వ ప్రోత్సాహం:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహించడానికి వివిధ పథకాలు, రాయితీలు అందిస్తున్నాయి. "నేషనల్ బీ కీపింగ్ అండ్ హనీ వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక సహాయం , శిక్షణ లభిస్తుంది.మొత్తంగా, తెలంగాణలో తేనెటీగల పెంపకం రైతులకు ఒక లాభదాయకమైన కుటీర పరిశ్రమగా, తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని అందించే అద్భుతమైన అవకాశంగా నిలుస్తుంది. ఇది వ్యవసాయ దిగుబడులను పెంచడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుంది అని రైతు సంక్షేమ సేవా సంఘం అనుబంధరంగాల రాష్ట్ర అధ్యక్షులు కొలగాని హరి కృష్ణ తెలిపారు.తేనెటీగలు ఎవర్నయితే కుట్టుతాయో వారి ఆరోగ్యము ఎంతో మెరుగు పడుతుంది. అనారోగ్యంతో ఉన్నవారు ఎన్నో వ్యాధులనుండి నివారణ అయ్యే అవకాశం కూడా ఉంది. తేనెటీగ కుట్టినప్పుడు వాటిలోని వెనం అనగా విషం ద్వారా మన నరాలు ఎంతో యాక్టివేషన్ అవుతాయి అలాగే క్యాన్సరు కీళ్ల వ్యాధులు నరాల ప్రాబ్లం పక్షవాతం తో బాధపడేవారి ఆరోగ్యము ఎంతో మెరుగు పడుతుంది.

# రక్తదానంచేసిన గౌని కాడి యాదయ్య



**వనపర్తి జిల్లా నగర నిజం జూన్ 4 : వనపర్తి పట్టణంలోని గౌనికాడి యాదయ్య నేడు గురువారం నాడు జన్మదిన సందర్భంగా బుధవారం నాడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రక్తదాన శిబిరం చేయడం జరిగింది రక్తదానం చేసి ఒకరి ప్రాణం కాపాడే విధంగా రక్తదానం చేయడం జరిగింది ఆయనతోపాటు ఆయన బృందం హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు**

# బషీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

**● అధ్యాపకులను వెంటనే నియమించాలని డిమాండ్**

**● తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఈడికి సంజయ్ గౌడ్**



నగరనిజం తాండూర్ ప్రతినిధి జూన్ 4 : వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం లోని బషీరాబాద్ లో గత సంవత్సరం ప్రారంభమైన ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అధ్యాపకులు లేనప్పటికిని తాండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులచే బోధించడం చేత 78% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఈ సంవత్సరం అంటే 2025-26 సంవత్సరానికి బషీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని విద్యార్థులకు క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ ఎస్ నరసింహారెడ్డిఒక ప్రకటనలో తెలపడం జరిగింది.ప్రస్తుతం కళాశాలలో ఐదు మంది గెస్ట్ లెక్చర్లను తీసుకోవడం జరిగిందని, మరో ముగ్గురిని రెగ్యులర్ జూనియర్ లెక్చర్లను డిప్యూటేషన్ పై తీసుకోవడం జరిగిందని, ఇంకా మిగతా ఐదు మంది అధ్యాపకులను తీసుకోవాల్సి ఉంది.

# నగర నిజం పత్రిక ఎఫెక్ట్

నగర నిజం ఎఫెక్ట్‌తో అధికారులలో, ప్రభుత్వంలో చలనం ప్రారంభమై అధ్యాపకులను కేటాయించడం జరిగిందని తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, తెలంగాణ విద్యావంతుల వేదిక హైదరాబాద్ జిల్లా బాధ్యులు ఈడిగి సంజయ్ గౌడ్ ఒక ప్రకటనలో చెప్పడం జరిగింది. బషీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లలో మండలంలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మిగతా ఐదు మంది అధ్యాపకులను వెంటనే వారం లోపల కేటాయించాలని అధికారులకు విన్నవించడం జరిగింది.తెలుగు, కెమిస్ట్రీ, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి అధ్యాపకులను, ఇతర ఒకేషనల్ కోర్సులకు ఇద్దరు అధ్యాపకులను కేటాయించాలని ఇంటర్మీడియట్ అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు వివరించడం జరిగింది.ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని వెంటనే మిగతా ఐదు సబ్జెక్టులకు సంబంధించిన పోస్టులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డికి, ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్యకి, వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకరప్పకి, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం నాయకులు బాలకృష్ణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, ఆర్జెడి జయప్రద భాయ్ మేడంకి, ప్రిన్సిపల్ నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# నేడు గాంధీ భవన్లోని మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం విజయవంతం చేయండి



**● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్: జిల్లా నగర నిజం జూన్ 4 ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు ) నేడు మహబూబ్నగర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం నేడు గాంధీ భవన్ లో జరుగును. ఇట్టి సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, విభాగలు సంబందించిన ముఖ్య నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు, బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ లు, పట్టణ ప్రధాన కార్యదర్శులు, ఎస్సి సెల్ అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, మైనారిటీ సెల్ అధ్యక్షులు, సేవాదళ్ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, అందరు ఉదయం: 11:00 వరకు జిల్లా, పట్టణ. అన్ని విభాగాల కాంగ్రెస్ నాయకులు, హైదరాబాద్ గాంధీ భవన్ కార్యాలయం) దగ్గరకి చేరుకోగలరు. జీ. మధుసూదన్ రెడ్డి.ఎమ్మెల్యే (దేవరకద్ర),డీసీసీ ప్రెసిడెంట్‌మహబూబ్ నగర్ జిల్లా జిల్లా నాయకులకు విజ్ఞప్తి

# మెదక్ జిల్లా రైతుల ప్రయోజనాల మేరకు అందుబాటులోకి ధాన్యం తూర్పాల్ పట్టే యంత్రాలు, తేమ శాతాన్ని తగ్గించే యంత్రాలు వచ్చే సీజన్ నుండి అందుబాటులోకి ఉంచుతామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/ నగర నిజం:, మెదక్ వ్యవసాయ మార్కెట్లో ప్యాడి క్లీనర్స్, ప్యాడి డ్రైయర్ పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం మెదక్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్దకు ప్రభుత్వం ద్వారా జిల్లాకు 6 ప్యాడి క్లీనర్స్, ప్యాడి డ్రైయర్ రావడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద అదనపు కలెక్టర్ నగేష్, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి, జగదీష్, వ్యవసాయ మార్కెటింగ్ అధికారి యాదయ్య, అగ్రికల్చర్ వ్యవసాయ సెక్రెటరీ లుసంబంధిత అధికారులతో కలిసి వడ్లు తూర్పాల్ పట్టే యంత్రాలు, ధాన్యం తేమ శాతం తగ్గించే యంత్రం పనితీరును స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని తూర్పార పట్టి తాలు, తప్ప లేకుండా చేసుకునేందుకు, ధాన్యం తేమ శాతాన్ని తగ్గించే యంత్రం 01, (06) ప్యాడి క్లీనర్స్ తీసుకురావడం జరిగిందని తెలిపారు.మెదక్ జిల్లాలో రైతులకు వచ్చే సీజన్ నుండి ఈ యంత్రాలు అందుబాటులోకి ఉంచుతామని చెప్పారు. మూడు ప్యాడి క్లీనర్స్ మెదక్ మార్కెట్ యార్డ్ కు, మరొక మూడు ప్యాడి క్లీనర్స్ రామాయంపేట మార్కెట్ యార్డుకు రావడం జరిగిందన్నారు.గతంలో ఒక ఎకరం ధాన్యం ఎగర బోతకు నాలుగు ఐదు కూలీలు గాలి అనుకూలతను బట్టి నిర్వహించే వారని తెలిపారు. ధాన్యం తూర్పాలు బట్టే యంత్రం ద్వారా సునాయాసంగా గంటకు రెండు నుంచి రెండున్నర ఎకరాలు ఒక మనిషి సహాయంతో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని శుభ్రపరచవచ్చు అని తెలిపారు ఇది రైతులకు ఎంతో మేలు చేకూర్చుందని చెప్పారు. ధాన్యం తేమ శాతాన్ని తగ్గించే యంత్రం రైతులు పండించిన ధాన్యాన్ని వాతావరణ ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో ధాన్యం ఆరబెట్టే విషయంలో రైతులు చాలా ఇబ్బంది పడతారని ఈ యంత్రం వల్ల వడ్ల లో ఉన్న తేమ శాతాన్ని అనుకున్న సమయానికి తగ్గించి రైతులు తొందరగా ధాన్యాన్ని విక్రయించే విధంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాఎస్పీ రావుల గిరిధర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

**● జర్నలిస్టు ఎర్రమన్ను బాలరాజు**



వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 4: వనపర్తి జిల్లాఎస్పీ రావుల గిరిదర్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలోని తన ఛాంబర్ లోని బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి జన్మదిన రోజున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది నగర నిజం దిన పత్రిక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రమను బాలరాజు ఆయనతోపాటు జర్నలిస్ట్ బంకుల రవి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిలో ప్రతి ఒక్క భూ సమస్య పరిష్కరించాలి



మెదక్ బ్యూరో/నగర నిజం:జూన్,04 బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా అదనపు కలెక్టర్ నగేష్ మాసాయిపేట మండలంలో లింగారెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి భూ భారతి సదస్సు నిర్వహణ తీరును పరిశీలించారు.సదస్సు లో ప్రతి ఒక్కరూ అందించిన దరఖాస్తును పరిశీలించి పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు. రైతుల సమస్యలను ముందుగా అర్థం చేసుకోవాలన్నారు.హెల్ప్ డెస్క్ సహకారంతో దరఖాస్తులను ఎటువంటి తప్పులు దొర్లకుండా పూర్తి చేసి వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పేద కుటుంబ ఇంటి నిర్మాణానికి సాయం అందజేసిన

**● (ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్) ఉప్పల వెంకటేష్**



కల్వకుర్తి: నగర నిజం జూన్ 4 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు)తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద వైశ్య కుటుంబానికి చెందిన బొజ్జ సురేష్ తండ్రి రాములు ఇంటి నిర్మాణంలో ఫినిషింగ్ కు సిమెంట్ ఇవ్వడం జరిగింది ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సిమెంట్ వేయించడం జరిగింది.తన ఇంటి నిర్మాణానికి సహకరించిన వెంకటేష్ కి తన కుటుంబం రుణపడి ఉంటుందని బొజ్జ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సీనియర్ నాయకులు కండె జగతయ్య , గోవిందు పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6, 7, 8 తేదీలలో హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైతు మహోత్సవ కార్యక్రమం.



మెదక్ బ్యూరో/నగర నిజం:సిద్దిపేట 04 జూన్ 2025.జిల్లాలోని రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ- ఉద్యానవన-పశుసంవర్ధక-మత్స్యశాఖ విభాగాలు మరియు విశ్వ విద్యాలయాలు, వ్యవసాయ అనుబంధ రంగాలలో అదునాతన పద్ధతులు, వ్యవసాయ సులభతరం చేసే యంత్రాలు, పనిముట్లు, సాంకేతిక పరిజ్ఞానంను అందించే 150 ప్రత్యేకమైన స్టాళ్లు ను ప్రదర్శించడం జరుగుతుందని అదేవిధంగా వ్యవసాయ- ఉద్యానవన-పశుసంవర్ధక-మత్స్యశాఖల శాస్త్రవేత్తలతో మరియు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీత రైతులు మరియు అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాల ద్వారా రైతులు ప్రత్యక్షంగా లాభసాటి వ్యవసాయం చేయడంలో మెలకువలను తెలుసుకోవచ్చని అన్నారు. బ్యాంకులు, ఎఫ్పిఓలు, స్టార్టాప్ కంపెనీలు, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాళ్లలో నూతన సాంకేతికత విధానంలో వ్యవసాయం చేసే పద్ధతులు తెలుసుకునేందుకు జిల్లాలోని రైతాంగం ఈ రైతు మహోత్సవ కార్యక్రమం కిసాన్ మేళాకు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ లింగసానిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు అజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

- ముఖ్య అతిథులుగా హాజరైన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి: నగర నిజం జూన్ 4 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు) : కల్వకుర్తి మండలం లింగసాని పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ వింగ్ నాయకుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అజయ్ బుధవారం నాడు జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని ఉప్పల వెంకటేష్ కార్యాలయంలో అజయ్ కి బిఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కటింగ్ లో పాల్గొని జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉప్పల వెంకటేష్ బృందం తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, నవీన్ ,రాఘవ ఉదయ్ శంకర్, శ్రీను నరేష్, ఉదయ్, అనిల్,రమేష్,సూరి ,రాకేష్ తదితరాలు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పుట్టిన రోజు వేడుకలు







వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 4 జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమానికి జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు జిల్లా ఉన్నతాధికారులు మరియు వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు అభిమానులు హాజరై ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ తో కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మరికొందరు ఆయనను శాలువా పూలమాల జ్ఞాపికలతో సన్మానించి స్వీట్స్ పంచారు.ఈ సందర్భంగా విచ్చేసిన వక్తలు వారు మాట్లాడుతూ..రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లాకు ఎస్పీ గా వచ్చినప్పటి నుండి శాంతి భద్రతల పరిరక్షణలో తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు.అసాంఘిక కార్య కలాపాల నేపథ్యం గల వారిని ,రౌడీ షీటర్లను మత్తు పదార్థాలకు బానిసలైన వారిని పిలిచి వారికి చక్కటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అంతేగాక విద్యార్థులు వివిధ స్వచ్ఛంద సేవా సంఘాలతో మహిళా సంస్థలతో సమావేశాలు నిర్వహించి సంస్కారవంతమైన జీవనాన్ని ఎలా గడపాలో వారికి వివరించారనీ గుర్తు చేసుకున్నారు. అలాగే పండుగలు ఉత్సవాల సందర్భంగా ఆయా మతాలవారిని ఆహ్వానించి శాంతియుత వాతావరణానికి తీసుకున్న జాగ్రత్తలను గూర్చి వివరించారు.చక్కటి వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సిసిఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారి, స్వర్ణకార, యాదవ సంఘాల వారితోపాటు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# -రాహుల్ గాంధీ పాకిస్తాన్‌కు ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారు - బీజేపీ తెలంగాణ ఇంచార్జ్ అభయ్ పాటిల్

**రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని మండిపడ్డ అభయ్ పాటిల్**

**శంషాబాద్ బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజు భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నేతల సమావేశం**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న అభయ్ పాటిల్ తో పాటు ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి**






రాజేంద్రనగర్, జూన్ 4(నగరనిజం ప్రతినిధి): పార్లమెంటులో బాధ్యత గల విపక్ష నేత గా ఉన్న రాహుల్ గాంధీ పాకిస్తాన్ కు ఏజట్టుగా వ్యవహరిస్తున్నారని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్, కర్ణాటక ఎమ్మెల్యే అభయ్ పాటిల్ సంచలన ఆరోపణలు చేశారు. ఆపరేషన్ సింధూర్ పై దేశం మొత్తం సైనికుల తో పాటు భారత ప్రభుత్వానికి అండగా నిలిస్తే రాహుల్ గాంధీ మాత్రం పాకిస్తాన్ కు వంత పాడుతున్నారని ఆయన ఆరోపించారు. మరోవైపు రాహుల్ గాంధీ వ్యాఖ్యలు భారత సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ నేతల సమావేశానికి పార్టీ తెలంగాణ ఇంచార్జ్ అభయ్ పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితుడి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన అభయ్ పాటిల్.... రాహుల్ గాంధీ వైఖరి పై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. కాశ్మీర్ లోని ప్రహల్ గౌడ్ లో ఉగ్రవాదుల దుశ్చర్య నేపథ్యంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పై దేశవ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోందన్నారు. పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలన్నీ ప్రపంచ దేశాల్లో పర్యటించి భారత సైనికుల కీర్తిని చాటుతూ పాకిస్తాన్ వైఖరిని తూర్పారబడుతుంటే పార్లమెంటులో బాధ్యత గల ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ పాకిస్తాన్ కు మద్దతు ఇస్తున్నట్లుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు భారత సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అభయ్ పాటిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీకి ఉన్న బాధ్యత తరహా లోనే ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీకి సైతం హత్య స్థాయిలో బాధ్యత ఉంటుందన్న విషయాన్ని మర్చిపోరాదన్నారు. సరెండర్ అన్న పదానికి కాంగ్రెస్ పర్యాయ పదం లాంటిదని అభయ్ పాటిల్ ఆరోపించారు. గతంలో పాకిస్తాన్ ఇండియా మధ్యన జరిగిన యుద్ధ సమయాల్లో సైనికులను సరెండర్ చేసినా... లేక పాకిస్తాన్ విభజన సమయంలో పిఓకే ను పాకిస్తాన్ కు అప్పగించినా అది కాంగ్రెస్ పార్టీ కే చెల్లిందని ఆయన ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ వైఖరిని చూస్తే ఆయన భారత పౌరుడా లేక పాకిస్తాన్ పౌరుడా అని అనుమానం కలుగుతుందని అబ్బాయి పాటిల్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్, బాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్, గజ్జల ప్రేమేందర్ రెడ్డి, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అంజన్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర నేతలు పాపయ్య గౌడ్, మల్లారెడ్డి, అందే బాబయ్య ముదిరాజ్, కొమురయ్య, వై శ్రీధర్, మల్లేష్ యాదవ్ తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాలకంటి బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ నాయకులు



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్ : మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ లోక్ సభ స్థానం నుంచి ఎంపీగా గెలుపొంది మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కల్లకల్ గ్రామంలో గల శ్రీ వనదుర్గ కాలకంటి బంగారమ్మ ఆలయంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీగా రఘునందన్ రావు ను గెలిపించిన మెదక్ లోక్సభ నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆదేశాలు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సూచనలతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న రఘునందన్ రావుకు జాతీయ అధ్యక్షులు నడ్డా, హెూం శాఖ మంత్రి అమిత్ షా ల ఆదేశాలు సూచనలతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కంకణ బద్ధులై ముందుకు సాగుతున్నారన్నారు. ప్రతిరోజు ప్రతిక్షణం నిరంతనంగా ప్రజల్లోనే ఉంటూ ప్రజల ఆకాంక్షల నెరవేరుస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మందనలు పొందుతున్న రఘునందన్ రావు గారికి నిండు నూరేళ్లు భగవంతుడు ఆశీస్సులు ఉండాలని మరిన్ని అత్యున్నత స్థాయి పదవులు కల్పించాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేందర్ చారి కాళ్లకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, మండల నాయకులు ఎర్రోళ్ల కృష్ణ ఎల్ ప్రభాకర్ గౌడ్, సదాశివులు తదితరులు పాల్గొన్నారు.

# ‘ అర్హులందరికీ సంక్షేమ పథకాలు ‘

- ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



ఇబ్రహీంపట్నం, జూన్ 4 ( నగరనిజం ) : ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి పథకం అండగా నిలుస్తోందన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం,మంచాల మండలాలకు సంబంధించిన 202 మంది లబ్ధిదారులకు రూ.2 కోట్ల 2 లక్షల 23 వేల రూపాయల కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయాలకు అతీతంగా ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమన్నారు. గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ న్యాయం చేకూరుతుందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి కొండంత అండగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేకర్ గౌడ్, రాష్ట్ర నాయకురాలు జయమ్మ, తహశీల్దార్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి

- ఇబ్రహీంపట్నం తహశీల్దార్ కు సీపీఐ(ఎం) నేతల వినతి



ఇబ్రహీంపట్నం, జూన్ 4 ( నగరనిజం ) : ఖానాపూర్ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ డిమాండ్ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ 10వ వార్డులో నిర్వహించిన భూ రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ సునీత కు సీపీఐ(ఎం) నేతలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖానాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 79,43 ప్రభుత్వ భూములకు అసైన్ మెంట్ పట్టా సర్టిఫికేట్లు భూమి ఇచ్చిన రైతులకు పట్టాధారు పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 79,43 లో గతంలోనే పేదలకు అసైన్మెంట్ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ధరణి వచ్చిన తర్వాత పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం నిలిపివేసిందన్నారు. కాబట్టీ అసైన్మెంట్ పట్టా పొందిన ప్రతి పేదవాడికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేష్, రైతులు యాదయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ దేవాలయంలో డాక్టర్ ఉక్కుల అశోక్ పూజలు



**ఇబ్రహీంపట్నం, జూన్ 4 ( నగరనిజం ) : కర్మన్ ఘాట్‌లోని ప్రముఖ శ్రీ హనుమాన్ దేవస్థానంలో ప్రత్యేకంగా నిర్వహించిన ఆంజనేయ స్వామి పూజల్లో తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.ఉక్కుల అశోక్ పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నివేదనలు సమర్పించారు. అనంతరం దేవస్థానానికి నూతనంగా నియమితులైన కమిటీ డైరెక్టర్లు తోకటి కిరణ్ కుమార్, కొండ్ర సంతోష్ కుమార్ లను డా.ఉక్కుల అశోక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేవస్థాన అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని కోరారు. భక్తులకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. శ్రీ ఆంజనేయ స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

- నిజమైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్క రాంరెడ్డి



ఇబ్రహీంపట్నం, జూన్ 4 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు సరైన నిబంధనలు పాటించి నిజంగా ఇల్లు లేని పేదవాళ్ళను గుర్తించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్క రాంరెడ్డి కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నిజమైన నిరుపేదలకు ఇల్లు లేని వారందరికీ సొంత ఇంటి స్థలం ఉండి ఇతరుల ఇండ్లల్లో అద్దెకు ఉంటున్న వారికి మొదటగా ప్రాధాన్యత కల్పించాలన్నారు. నిజమైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించకుండా కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండ్లను మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూడా వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను గులాబీ జెండా కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

- భూభారతితో రైతులకు ఎంతో మేలు
- భూభారతితో భూ సమస్యలకు సత్వర పరిష్కారం
- రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





ఇబ్రహీంపట్నం, జూన్ 4 ( నగరనిజం) : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు... రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో రైతుల ప్రమేయం లేకుండానే వారు భూ సమస్యల్లో చిక్కుకున్నారని తెలిపారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. రైతులకు ఎలాంటి భూ సమస్యలున్న నేరుగా అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. భూభారతి చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు అధికారులకు సరైన సమాచారం ఇచ్చి సమస్యల పరిష్కారంలో తమవంతు సహకారం అందించాలని కోరారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం యాచారం మండల కేంద్రంలోని మోడల్ కూరగాయల మార్కెట్ స్థలాన్ని పరిశీలించి, రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి, కమిషన్ సభ్యులు భవాని రెడ్డి, కేవీఎన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహా రావు, ఆర్డీవో అనంత రెడ్డి, తహసీల్దార్లు సునీత, అయ్యప్ప, ఎంపీడీఓ శైలజ, కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అమృతా సాగర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దు

- మధ్యాహ్న భోజన పథకం సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న



ఇబ్రహీంపట్నం, జూన్ 4 ( నగరనిజం ) : ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించవద్దని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎలామోని స్వప్న కోరారు. ఈ మేరకు బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న మాట్లాడుతూ... హయత్నగర్, శంషాబాద్ మండలాల మధ్యాహ్న భోజన నిర్వహణను తమకు ఇవ్వాలని అక్షయ పాత్ర నిర్వాహకులు ఆయా మండలాల విద్యాధికారులకు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. పథకాన్ని ప్రభుత్వమే యదావిధిగా కొనసాగించాలని, ఇతరులకు ఇవ్వరాదని కోరారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అక్షయపాత్ర నిర్వాహకులకు మధ్యాహ్నం భోజన పథకాన్ని అప్పగించే విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చింతపట్ల ఎల్లేష్, మధ్యాహ్నం భోజన పథకం సంఘం జిల్లా కోశాధికారి సరిత, జిల్లా నాయకులు శిరీష, లక్ష్మమ్మ, పద్మ, మంజుల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



**ఇబ్రహీంపట్నం / నగరనిజం : వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సభాధిపతి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కీ వెంకట్ రెడ్డి**

# అవినీతి కుటుంబ రాజకీయాలు చేసేవాళ్లను బీజేపీ గడపలో కాలు పెట్టనివ్వం - చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి-

### మోడీ దయతోనే రాష్ట్రం బతికి బట్ట కడుతోందన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



రాజేంద్రనగర్, జూన్ 4(సగరనిజం ప్రతినిధి):అవినీతి, కుటుంబ రాజకీయాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించే ఏ నాయకుడిని కూడా తమ పార్టీ గడప తొక్కనివ్వమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఇతర పార్టీలో చేరకుండా కాపాడుకోవడానికి కేసీఆర్ కుటుంబం ఆప సోపాలు పడుతోందని ఆయన విమర్శించారు.బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన విశ్వేశ్వర్ రెడ్డి..... కవిత ఎపిసోడ్ పై స్పందించారు. అవినీతి, కుటుంబ రాజకీయాలు సాగించే వారిని భారతీయ జనతా పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని ఆయన పరోక్షంగా కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మరోవైపు రేవంత్ రెడ్డి సర్కారుపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తమవిగా చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.నరేంద్ర మోడీ ప్రభుత్వ దయతోనే రాష్ట్ర ప్రభుత్వం మన గలుగుతోందన్నారు.అన్నదాతలను ఆదుకోవడంతో పాటు తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అనేక పథకాలు చేపట్టిందని ఆయన వివరించారు.అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై ఎరువులు, విత్తనాలను అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. అయితే తప్పుడు హామీలతో రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సారధ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా ముంచిందని విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఆయన విమర్శించారు.




# ముచ్చింతల్‌లో వివాహిత అదృశ్యం

### పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త చేతన్

### 10 రోజుల క్రితం ప్రేమ వివాహం చేసుకున్న ఇస్త్రారి చేతన్ - మౌనిక

### మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు





రాజేంద్రనగర్, జూన్ 4(నగరనిజం ప్రతినిధి):పది రోజుల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు... ఆ తర్వాత చిన్న విషయానికి భార్యాభర్తలు గొడవపడ్డారు... కట్ చేస్తే వివాహమై 15 రోజులు కూడా తిరక్క ముందే ఆ యువతి కనిపించకుండా అదృశ్యమైంది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ గ్రామంలో చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్యన గొడవ తో మౌనిక ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది.భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ రూరల్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం.... ముచ్చింతల్ గ్రామానికి చెందిన ఇస్త్రారి చేతన్ మౌనిక ఇద్దరు భార్యాభర్తలు. వీరు గత నెల 20వ తేదీన ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ మేరకు దంపతులు ఇద్దరు ముచ్చింతల గ్రామంలోని వినోద్ గార్డెన్ లో నివాసం ఉంటున్నారు. అయితే జూన్ 1వ తేదీన తన స్నేహితుడి పెళ్లికి వెళ్దామని చేతన్ మౌనిక కు చెప్పాడు. అయితే వివాహానికి వెళ్లడానికి మౌనిక రెడీ అవుతున్న సమయంలో భార్యాభర్తల మధ్యన చిన్న గొడవ జరిగింది. ఇదిలా ఉండగా జూన్ 3వ తేదీన చేతన్ డ్యూటీ కోసం ఇంటి నుండి తుక్కుగూడకు వెళ్లాడు. ఈ నేపథ్యంలో చేతన్ మధ్యాహ్నం మౌనిక కు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది. దీంతో కంగారు పడ్డ చేత ఇంటికి వచ్చి మౌనిక కోసం పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో బుధవారం నాడు చేతన్ శంషాబాద్ రూరల్ పోలీసులు నాశ్రయించి ఫిర్యాదు చేశాడు. భర్త చేతన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. మౌనిక 4.8 అడుగుల ఎత్తు, చామన చాయ రంగు కలిగి ఉంటుందని ఆయన తెలిపారు. మౌనిక తప్పిపోయిన సమయంలో పింక్ కలర్ పూలతో కూడిన తెల్లని కుర్తా ధరించి ఉందని, తెలుగు భాష మాట్లాడుతుందని తెలిపారు. మౌనిక గురించి ఏదైనా సమాచారం తెలిస్తే శంషాబాద్ రూరల్ పోలీసులకు తెలపాలని సిఐ నరేందర్ రెడ్డి ప్రజలకు సూచించారు.

# ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా లూకాస్‌ని గెలిపించండి : నామిని నాగరాజ్



రామంతపూర్/నగర నిజం : రామంతపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ లో ఈనెల 8వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రెసిడెంట్ అభ్యర్థి లూకాస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాలనీవాసులకు కాలనీలో ఉండే నామిని నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నేను ఇక్కడికి వచ్చి 12 ఏళ్లు అవుతుందని, 8 ఏళ్ల నుండి లూకాస్ కు మంచి సన్నిహితుడని స్నేహితుడని అన్నారు. ఆయన్ను చాలా దగ్గర నుండి చూసానని, ఒక రాజు కష్టపడి తానే అభివృద్ధి కావాలనుకుంటాడు కానీ లూకాస్ లాంటివారు వారు బాగుపడి మిగతావారు కూడా బాగుపడాలని కోరే మంచి మనసున్న వాడని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా లూకాస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గెలిస్తే కాలనీ ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# లూకాస్ గెలిచిన తర్వాత లక్ష్మీనారాయణ కాలనీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి : వెంకట్ రెడ్డి



రామంతపూర్/నగర నిజం : రామంతపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ లో ఈనెల 8వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రెసిడెంట్ అభ్యర్థి లూకాస్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కాలనీలోని వెంకట్ రెడ్డి కోరారు. లూకాస్ ప్రెసిడెంట్ గా గెలిచిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కాలనీలో జరిగాయని అన్నారు. గవర్నమెంట్ స్కూలు, రోడ్లు డ్రైనేజీలు, వకీల్ బిల్డింగ్ సమస్యలన్నీ తీరాయని అన్నారు. మళ్లీ గెలిస్తే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారని అన్నారు.

# లూకాస్ గెలిచిన తర్వాత ఆలయం ఎంతో అభివృద్ధి చెందింది : మధుబాబు



రామంతపూర్/నగర నిజం : రామంతపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ లో ఈనెల 8వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రెసిడెంట్ అభ్యర్థి లూకాస్ కు ఓటు వేసి గెలిపించగలరని కాలనీలోని మధుబాబు కోరారు. లూకాస్ ప్రెసిడెంట్ గా గెలిచిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కాలనీలో జరిగాయని అన్నారు. ముఖ్యంగా చెప్పాలంటే ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని ఇది కాలనీ వాసులు అందరూ గమనించాలని కోరారు. ఇతర మతస్తుడు అని ప్రలోభాలకు పోకుండా లూకాస్ ను మత సామరస్యం, మానవతా దృక్పథంతో చూసి అతని అభివృద్ధి పనులను చూసి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# కాలనీ అభివృద్ధికి లూకాస్ ఎంతో ప్రాధాన్యం అఖండ మెజార్టీతో గెలిపించండి: సురేందర్ రెడ్డి



రామంతపూర్ /నగర నిజం : రామంతపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ లో ఈనెల 8వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రెసిడెంట్ అభ్యర్థి లూకాస్ ను భారీ మెజార్టీతో గెలిపించగలరని కాలనీకి చెందిన సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. 2017లో లూకాస్ మొదటిసారిగా పోటీ చేశాడు అప్పుడు తను స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత 2019 లో పోటీ చేసాడు అప్పుడు గెలిచాడని పేర్కొన్నారు. అయితే గెలిచే ముందు చేసిన వాగ్దానం ఏదైతే ఉందో ఆలయం అభివృద్ధి చేస్తాడని అన్నాడో దాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. అప్పుడు కరోనా టైం క్లిష్ట పరిస్థితులు ఉన్నా కూడా తానే సొంత డబ్బులతో ఎంతో అభివృద్ధి చేశాడని అన్నారు. దాంతోపాటు తాగుబోతుల వకీల్ బిల్డింగ్ కు ఉపశమను కల్పించాడని అన్నారు. ట్రాన్స్ఫారములు ఏర్పాటు చేసి కరెంటు కోతలు నివారించాడని అన్నారు. డ్రైనేజ్ సమస్యలు, సీసీ రోడ్లు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసాడని అన్నారు. అవన్నీ కాలనీవాసులు గమనించి లూకాస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇతర అభ్యర్థిని ఓటు వేయమని అభ్యర్థిస్తే కాలనీకి ఏం చేస్తారని ప్రశ్నించడని సూచించారు.

# ఘనంగా చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నగర నిజం/ చైతన్యపురి: చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు దిల్సుఖ్నగర్ కమ్యూనిటీ హాల్లో ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్, కొత్తపేట్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ పాల్గొని చంద్రశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యుల మధ్య ఆయన కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అభిమానులు భారీ గజమాలతో చంద్రశేఖర్ రెడ్డిని సత్కరించి. అనంతరం ప్రజలందరికీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు శాలువాలు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ చంద్రశేఖర్ రెడ్డి మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. తదనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా నాగోల్ గ్రామ వాస్తవ్యులు కీర్తి శేషులు బొడ్డుపల్లి ఉషయ్య వర్ధంతి





నాగోల్ /నగర నిజం : నాగోల్ వాస్తవ్యులు కీర్తి శేషులు బొడ్డుపల్లి ఉషయ్య వర్ధంతి బుధవారం ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తన కుమారుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తెలంగాణ రజక వృత్తి దారుల సమాఖ్య బొడ్డుపల్లి కృష్ణ నివాళులు అర్పిస్తూ నాన్న మి యాదిలో మీ కష్టం, మీ త్యాగం , మీ సేవ గుణం, మీ పౌరుషం, మీ నిబద్ధత అజరామరం అని అన్నారు. కుటుంబ సభ్యులు, బందు మిత్రులు, సామాజిక వర్గం సంఘం ఏ నాటికి మరువంఅని అన్నారు. మీ ఆశలు, ఆశయాలు నెరవేర్చడంలో సఫలీకృతం చేస్తూ ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేస్తున్నామని తెలిపారు.

NN NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE